# నిలువవే వాలు కనులదానా.. వయ్యారి హంసనడకదానా

చిత్రం: ఇల్లరికం (1959)

పాడినవారు: ఘంటసాల

సంగీతం: టి. చలపతిరావు

గీత రచయిత: కొసరాజు రాఘవయ్య చౌదరి

---

పల్లవి:

నిలువవే వాలు కనులదానా.. వయ్యారి హంసనడకదానా

నీ నడకలో హొయలున్నదే తానా

నువ్వు కులుకుతు ఘలఘల నడుస్తు ఉంటే నిలువదె నా మనసు..

ఓ లలనా.. అది నీకే తెలుసు

నిలువవే వాలు కనులదానా.. వయ్యారి హంసనడకదానా

నీ నడకలో హొయలున్నదే తానా

చరణం 1:

ఎవరని ఎంచుకొనినావో.. పరుడని భ్రాంతిపడినావో

ఎవరని ఎంచుకొనినావో.. భ్రాంతిపడినావో.. సిగ్గుపడి తొలగేవో

విరహాగ్నిలో నను తోసి పోయేవో

నువ్వు కులుకుతు ఘలఘల నడుస్తు ఉంటే నిలువదె నా మనసు..

ఓ లలనా.. అది నీకే తెలుసు

చరణం 2:

ఒకసారి నన్ను చూడరాదా.. చెంతచేరా సమయమిదికాదా

ఒకసారి నన్ను చూడరాదా.. సమయమిదికాదా.. చాలు నీ మర్యాదా

వగలాడి నే నీ వాడనే కాదా

నువ్వు కులుకుతు ఘలఘుల నడుస్తు ఉంటే నిలువదె నా మనసు..

ఓ లలనా.. అది నీకే తెలుసు

<u>చరణం 3:</u>

మగడంటే మోజులేనిదానా.. మనసుంటే నీకు నేను లేనా

మగడంటే మోజులేనిదానా.. నీకు నేను లేనా.. కోపమా నా పైనా

నీ నోటి మాటకే నోచుకోలేనా

నిలువవే వాలు కనులదానా.. వయ్యారి హంసనడకదానా

నీ నడకలో హొయలున్నదే తానా

నువ్వు కులుకుతు ఘలఘుల నడుస్తు ఉంటే నిలువదె నా మనసు..

ఓ లలనా.. ఓ చెలియా.. ఓ మగువా అది నీకే తెలుసు

ChimataMusic.com

Patha Patala Parnasala